
ఈ వారం
ఎన్నికయిన
కథ

# పతనం నుంచి.....

కాకరపర్తి సుబ్రహ్మణ్యం





**ఆకాశం మేఘావృతమై ఉంది. చల్లని గాలులతో నల్లని మబ్బులు సముద్రం వైపు నుంచి పరుగులు తీస్తున్నాయి.**

వర్షం కురిసే సూచనలు కనిపించటంతో ఎవరికివారు త్వరగా తమ తమ ఇళ్ళకు చేరేందుకు ప్రయత్నిస్తున్నారు. తన చేతిలో ఉన్న డబ్బులు చూసుకొని మురిసిపోతున్నాడు శంకరయ్య. ఆ రోజు ఉదయం నుంచి సాయంత్రం దాకా రిక్షా లాగితే వచ్చిన డబ్బు అది. వానొచ్చే లోపు వూరి చివర ఉన్న తన గుడిసెకు చేరుకోవాలని బయలుదేరాడు. వయస్సు ముప్పయి రెండేళ్ళే అయినా అతనికి కుటుంబ బాధ్యతలు గుర్తొస్తే మాత్రం వయసు పైబడిన వాడిలా ప్రవర్తిస్తాడు. ఆరు సంవత్సరాల వయసున్న ఒక అమ్మాయి, సంవత్సరం నిండిన అబ్బాయి, పెళ్ళాం మాత్రం తన వంతు బాధ్యతగా నాలు గిళ్ళల్లో పొద్దున, సాయంత్రం అంట్ల పనులు, ఇంటి పనులు చేస్తూ వాళ్ళిచ్చే అన్నం కూరలు తెచ్చి పెడుతూ ఉంటుంది. ఇదీ రిక్షా శంకరయ్య సంసారం. కొన్నాళ్ళక్రితం వేరే పల్లెటూరు నుంచి యీ పట్నం వచ్చి వూరి చివర ఒక చిన్న గుడిసె వేసుకొని ఉంటున్నారు. పెళ్ళాంతో మంచిగా ఉండకపోగా పోట్లాడి ఆమెని కొట్టని రోజుండదు. ప్రతిరోజు తాగి వచ్చి ఏదో ఒక వంకతో పెళ్ళాంతో పోట్లాడందే శంకరయ్యకు నిద్రపట్టదు.

ఇంటి దగ్గర నుండి ప్రొద్దున రిక్షా తీసుకుని బయలుదేరేప్పుడు "అయ్యా యీ యేల సినిమా చూపించయ్యా" అని కూతురు అడిగిన మాట గుర్తుకొచ్చింది. వాన రాకుండా వుంటే సెకెండ్ షోకి పెళ్ళాం పిల్లలతో వెళ్దాం అనుకుంటూ రిక్షా తొక్కుకుంటూ హుషారుగా యింటి వైపు వెళుతున్నాడు శంకరయ్య. దారిలో సారా కొట్టు దగ్గరికొచ్చేసరికి బల్లల

# శక్తి



అబల అన్నారు స్త్రీని
ఒకనాడు
కాదని నిరూపించిందీనాడు
నిజం చెప్పాలంటే
ఆ నిరూపణ
ఏనాడో చేసింది మహిళ
వేదకాలం పురాణకాలం
పరిశీలిస్తే
తక్కువ స్థాయిలో
అంచనా వెయ్యము నారీమణిని
ఝాన్సీలక్ష్మి రుద్రమలే కాదు
యుద్ధాలైనా మరోటి అయినా
ఎందరెందరో అతివలు
ఆనాటినుండీ
ఈనాటివరకూ
ఆడది అబలకాదని
అన్నిరంగాల్లో ఉన్నామంటూ
అడుగు ముందుకే వేస్తున్నారు,
శారీరక బలం పురుషునిదైతే
మానసిక బలం మగువది కాదా?
ఎప్పుడూ ఒక్కలా ఉండదు
శరీరంలో సత్తువ
కానీ
మనోబలం మాత్రం
ఉంటుంది నిబ్బరంగా,
దీపమై వెలుగివ్వగలదు
మహిళ
త్యాగమై కరుణ చూపగలదు
ధర్మమై బాధ్యత
మోయగలదు
దయకి మారుపేరు స్త్రీ
మనోధైర్యానికి నిదర్శనం నారి
చేసే ప్రతి పనిలో
చూపిస్తుంది అంకితభావం
అనగలరా మరి
ఆడది అబల అని
ఒప్పుకుంటారు తప్పక
'స్త్రీ' ఒక శక్తియని ఒక యుక్తియని
నవయుగానికొక
నూతన తేజమని

– తమిరిశ జానకి

మీద వరుసగా కూర్చుని సారా తాగుతున్న జనాన్ని చూస్తే గుళ్ళో దేవుడి దర్శనం క్యూలో ఉన్న భక్తుల మాదిరిగా ఉందా దృశ్యం. వాళ్ళంతా కాయకష్టం చేసుకు బ్రతికే వాళ్ళే. తాగేది సారా అని తెలిసినా వాళ్ళకి మాత్రం ఆ సమయంలో అది అమృతంలా అనిపిస్తుంది. తాగటం అయిపోయినవాళ్ళు 'ప్రసాదం' కొనుక్కున్నట్టు ప్రక్కన బండి దగ్గర వేడి వేడి పకోడి కొనుక్కుని తింటున్నారు. తనతోపాటు రిక్షాలాగే ఆ జనం సారా తాగుతూ "ఏరా శంకరయ్యా! యియ్యాల అప్పుడే యింటికెళతున్నావేందిరా" అంటే రెండో ఆట సినిమా కెళదామని వెళుతున్నా" అని చెప్పాడు శంకరయ్య. వాళ్ళతో ఆ మాట యీమాట మాట్లాడుతూవుండగానే టపటపమని శబ్దం చేస్తూ చినుకులు పడటం మొదలైంది. తల తడుసుద్దేమోనని రిక్షా దిగి సారా కొట్లోకి వెళ్ళాడు శంకరయ్య. చూస్తుండగానే వర్షం పెద్దదయింది.

అందరూ తాగుతుంటే అందాకా తాగాలనే ఆలోచన రాకపోయినా అలవాటైన ప్రాణం వూరుకోలేక తను కూడా సారా తాగటం మొదలెట్టాడు. వర్షం తగ్గలేదుకానీ తన జేబులో ఉన్న డబ్బు మొత్తం అయిపోయింది. పీకల దాకా తాగి అక్కడే కూలబడ్డాడు. రెండో ఆట సినిమా వదిలితే వచ్చే జనాన్ని చూసినా కూడా తన వాళ్ళతో సినిమాకెళ్ళాలనుకున్న విషయం గుర్తు రాలేదు శంకరయ్యకి. కాళ్ళీడ్చుకుంటూ రిక్షానే తనని లాక్కొచ్చే స్థితిలో అర్ధరాత్రి రెండు గంటలకి యింటికొచ్చి తలుపు బాదుతున్నాడు. కొంచెం సేపటికి పెళ్ళాం వచ్చి విసురుగా తలుపు తీసి ఏమి మాట్లాడకుండా వెళ్ళి పడుకుంది. సినిమాకెళ్ళొచ్చే టైమ్ దాటి పోయినా పిల్ల మాత్రం వాళ్ళయ్యకోసం ఎదురు చూస్తూ అలాగే మేలుకొని ఉంది. ఆకలవుతోంది అన్నం పెట్టమని ఎన్నిసార్లు పెళ్ళాన్ని గదిమినా వులుకూ పలుకూలేదు. ఏం అడిగినా అటువైపు నుంచి సమాధానం రాలేదు. కోపం కట్టలు తెంచుకుంది. కాలయముడిగా మారిపోయాడా సమయంలో...

* * *

ఊరికి దూరంగా విసిరేసినట్టు ఉంటుందా లంబాడీతండా. అదంతా బంజరుభూమి కావటం వలన పేదలందరూ అక్కడ గుడిసెలు వేసుకుని ఉంటున్నారు. ఒకవైపు పంట కాలువ, దాని అవతల పంట చేలు. ఆ ఇళ్ళలో ఉండే వారంతా దాదాపు ఒకే తెగకు చెందినవారు. అద్దాలు కుట్టిన ఎర్రనిరంగు రంగుల దుస్తుల్లో ఆడవాళ్ళు. తైలసంస్కారం లేని జుట్టు, పంచెకట్టుతో తలపాగా కూడా



చుట్టిన మగవాళ్ళు. అందరూ గుంపులు గుంపులుగా చేరి జరిగిన విషయాన్ని పలు రకాలుగా చెప్పుకుంటున్నారు. ఉదయం ఆరుగంటల సమయం. న్యాయానికి అన్యాయం జరిగితే మేం సహించం అనే విధంగా పోలీసు వ్యానొచ్చి ఆగిందా గుడిసెముందు. పోలీసుల్ని చూసిన జనం ప్రక్కకి తప్పుకొని వాళ్ళకి దారిచ్చారు. బిలబిలమంటూ దిగిన పోలీసులు హడావుడిగా ఆ ఇంట్లోకి వెళ్ళి అన్ని కోణాలనుండి పరిశీలిస్తున్నారు. బయట జనం "బతికుండి బాధలు పడేకన్నా చచ్చిపోయి మంచి పని చేసిందని "ఒకరంటే" ఏరోజు దాన్ని సుఖపెట్టాడు. వాడి సుఖమేదోవాడేగాని, తాగనిరోజు లేదు. పెళ్ళాన్ని తిట్టి కొట్టని రోజు అంతకన్నా లేదు" అంటూ మరొకరు. ఇలా తలోరకంగా మాట్లాడుకుంటూ అక్కడ చేరిన జనం శంకరయ్యని శాపనార్థాలు పెడుతున్నారు.

పాతిక సంవత్సరాలు కూడా నిండని స్త్రీ శవం. మొద్దు కత్తితో మెడమీద నరకటం వలన చనిపోయిందని చూస్తే తెలుస్తోంది. రక్తపు మడుగులో పడివుందా శవం. గడ్డ కట్టిన రక్తం చారలు చూస్తుంటే ఆమెను చంపి చాలా సేపయిందని అర్థమవుతుంది. తాగిన నిషా దిగి చేసిన తప్పు తెలుసుకున్నానన్నట్టు బేలగా భార్య శవాన్ని చూస్తూ అక్కడే కూర్చున్నాడు శంకరయ్య. పసిపిల్లాడు తల్లి పాల కోసం గుక్కపెట్టి ఏడుస్తున్నాడు. చింపిరి జుట్టుతో ఏం చెయ్యాలో తెలీక ఏడుస్తూ అమాయకంగా చూస్తూ కూర్చుంది ఆడపిల్ల. పోలీసులు చకచకా వాళ్ళ పనులు వాళ్ళు చేసుకుపోతున్నారు. శంకరయ్య చేతికి సంకెళ్ళు వేసి వ్యానులో ఎక్కించారు. ఇద్దరు కానిస్టేబుళ్ళని అక్కడ కాపలా వుంచి శంకరయ్యని తీసుకొని స్టేషన్‌కి వచ్చేశారు. లోపలికి అడుగుపెడుతూనే ఏడుపు మొదలెట్టాడు. రాత్రి తాగిన మైకంలో తిండి పెట్టలేదని కోపంతో పెళ్ళాన్ని కత్తితో నరికి చంపానని చెప్పి, తను లేకపోతే పిల్లలు అనాథలైపోతారని దయతలచి తనని వదిలేయమని ఇన్స్పెక్టర్ కాళ్ళు పట్టుకొని బ్రతిమాలాడు. "ముందు వీణ్ణి లోపలెయ్యండిరా! తర్వాత చూద్దాం వీడి సంగతి" అంటూ అక్కడ డ్యూటీలో ఉన్న వారికి చెప్పి శవం దగ్గర పరిస్థితులు, వివరాలు తెలుసుకోటానికి బయలుదేరాడు ఇన్‌స్పెక్టర్.

* * *

తాగుడుకి బానిసై, దురలవాట్లుకి లోనైన ప్రతివాడు ఏవిధమైన నేరాలు, ఘోరాలు చేస్తారో శంకయ్య చేసిన ఈ హత్యకూడా అదే

### ఉన్నదీ పోయె!



సూపర్ ఫ్లాప్ హీరోయిన్‌గా బాలీవుడ్‌లో ముద్రపడ్డ నేహాధూపియాకి హొయలతో పాటు పొగరూ కాస్త ఎక్కువేనట! దాంతో వచ్చిన చిన్నా చితాకా అవకాశాలు కూడా పోతున్నాయంటూ ఆమె సెక్రటరీ నెత్తీ నోరూ బాదుకుంటున్నాడు. హిందీలో ఆమె చేస్తున్న (ఏకైక అను వచ్చేమో) సినిమా 'ఆయేగా ఆనేవాలా' షూటింగ్ సమయంలో నిర్మాతని నానా అగచాట్లు పెట్టిందట నేహా! ఆమె పెట్టిన ఇబ్బందులకు తిక్క రేగిన ఆ ప్రొడ్యూసర్ ఈమెనే సినిమాల్లోంచి తీసేశాడట!

విషయాన్ని తెలియచేస్తోంది. శంకరయ్య భార్య చనిపోయిన తీరు, శవం మొహంలో కనిపిస్తున్న భయాందోళనలు చూస్తుంటే తనని చంపొద్దని చనిపోయేముందు ఎంతగా బ్రతిమాలి ఉంటుందో చూపరులకు కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుందా దృశ్యం. అక్కడ వేసి ఉన్న కుర్చీలో కూర్చుని ఆ అమ్మాయిని ప్రశ్నించటం మొదలెట్టాడు ఇన్‌స్పెక్టర్. ఎన్ని రకాలుగా ఎన్ని ప్రశ్నలు వేసినా వయసులో చిన్నదైనా ఆ అమ్మాయి చెప్పే సమాధానాలు మాత్రం అక్కడ ఉన్న అందరిని ఆలోచింపచేసేలా ఉన్నాయి. "వాళ్ళ అయ్య తాగకుండా ఏరోజు యింటికి వచ్చేవాడు కాదని, ప్రతిరోజు ఇంట్లో అందరిని తిట్టడం, కొట్టటం మామూలేనని చెప్పి ఏడుపు ఆపుకోలేక ఎక్కి ఎక్కి ఏడుస్తూ రాత్రి మమ్మల్ని రెండో ఆట సినిమాకి తీసుకెళ్తానని చెప్పాడు. బాగా తాగి అర్ధరాత్రి ఇంటికొచ్చి నానా గొడవ చేసి మా అమ్మతో పోట్లాడి ఇంటి చూరులో ఉన్న కత్తి తీసుకొని నరికేసాడయ్యా" అని భోరున ఏడుస్తూ చెపుతుంటే మనసున్న ప్రతి వారి హృదయాన్ని కదిలించిందా సన్నివేశం.

మరి మీ అమ్మేమో చనిపోయి పై లోకాలకు పోయింది. మీ అయ్యేమో జైలులో ఉన్నాడు. మీకోసం మీ అయ్య తనని వదిలేయమని అడుగుతున్నాడు అన్నాడు ఇన్‌స్పెక్టర్. ఆ అమ్మాయి ఒక్కసారిగా లేచివచ్చి ఇన్‌స్పెక్టర్ కాళ్ళు పట్టుకొని "అయ్యా! మేం అడుక్కొనైనా బతుకుతాం. మా అయ్యని మాత్రం వదిలిపెట్టొద్దయ్యా! వాణ్ణి చంపెయ్యండయ్యా. వాడిని వదిలేశారంటే మీకు నిజం చెప్పానని నన్ను కూడా చంపేస్తాడయ్యా. మీ కాళ్ళు పట్టుకొని అడుగుతున్నా వాణ్ణి మాత్రం వదలకండయ్యా" అంటూ ఆ పిల్ల ఏడుస్తూ చెపుతుంటే తండ్రిని చూస్తే ఎంతగా భయపడుతోందో ఇన్‌స్పెక్టర్‌కి అర్థమయింది. అక్కడ చేరిన చుట్టుప్రక్కల ఇళ్ళలోని జనం యీ పసిపిల్లలిద్దర్ని ఏంచేస్తారని ఇన్‌స్పెక్టర్ని అడిగారు.

జరిగిన విషయాన్ని పై అధికారులకు ప్రభుత్వానికి తెలియచేసి యీ పిల్లలిద్దర్ని ప్రభుత్వంచే నడపబడుతున్న ఏదైనా "అనాథశరణాలయం"లో కానీ "బాల సదన్"లో కాని చేర్పించే ప్రయత్నం చేస్తామని ఇన్‌స్పెక్టర్ హామీ ఇచ్చాడు. అక్కడ ఉన్న వాళ్ళంతా రిక్షా తొక్కే వాళ్ళు. ఏరోజుకారోజు కూలి పనులు చేసుకొని బ్రతుకులు వెళ్ళదీసేవాళ్ళే. తను చెప్పే మాటలు విని వాళ్ళలో కొంతమందైనా మారాలని ఆ మంచి మార్పు కోసం ఇన్‌స్పెక్టర్ వారి నుద్దేశించి మాట్లాడుతూ భర్త రోజూ ఎక్కడ తిరిగొచ్చినా, ఏం చేసి వచ్చినా ఇంటికి రాగానే ఆప్యాయంగా పలకరించి అన్నం పెట్టేది భార్య అనే విషయాన్ని మర్చిపోయి భార్యను కడతేర్చినందుకు చంపిన భర్త జైలు పాలయ్యాడు. బిడ్డలను ప్రేమతో పెంచుకునే తల్లి తిరిగిరాని లోకానికి పోయింది. ఇక్కడ ఉన్న యీ ఇద్దరు పిల్లలు ఏదారిలేని అనాథలయ్యారు. తాగుడు, గంజాయి వంటి మత్తు మందులకు, పేకాట, దొంగతనాలు వంటి చెడు అలవాట్లకు బానిసలై కన్నూ మిన్నూ కానకుండా ప్రవర్తిస్తే ఆ ఫలితంతోపాటు అభం శుభం తెలియని పిల్లలు కూడా చేయని నేరానికి శిక్ష అనుభవించక తప్పదని, చెడు ప్రవర్తన కలిగిన తల్లిదండ్రులకు యీ సంఘటన ఒక ఉదాహరణ అని అలాగే ఇదొక గుణపాఠంగా గుర్తుంచుకోవాలని చెప్పాడు. ఇన్‌స్పెక్టర్ చెప్పిన మంచి మాటలు విన్న ఆ జనం అంతవరకు వారు చేసిన తప్పులను మరచిపోయి భవిష్యత్ జీవితం గురించి ఆలోచన చేయటం మొదలుపెట్టారు. *

*(ఈ రచయితకు బహుమతి సొమ్ము త్వరలోనే అందజేయబడుతుంది. - ఎడిటర్)*